జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 9-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 420 పేజీలు: 4 వెల : రూ.7



# డేంజర్ జోన్‌లో.. ఆ నలుగురు!

* చంద్రబాబు లేటెస్ట్ సర్వే
* తొలి అడుగు తర్వాత రెండో సర్వే చేయించిన అధినేత
* జిల్లాకు చెందిన పలువురిపై వ్యతిరేకత
* పార్టీ కేడర్‌లో కూడా అసంతృప్తి
* పేర్లు వెల్లడికాక పోయినా.. కొత్తవారే అన్న అనుమానాలు



**శ్రీకాకుళం, ఆగస్టు 8 (వార్త):** ఏపీలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకున్న తర్వాత రాష్ట్రంలో రాజకీయం ఎలా మారుతోంది? ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది? మంత్రుల పనితీరు ఎలా ఉంది? ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధులపై వ్యక్తిగతంగా జనం అభిప్రాయం ఎలా ఉందన్న అంశాలపై ఇప్పటికే పలు సర్వే నివేదికలు వెలువడ్డాయి. వీటిలో మెజార్టీ వ్యక్తమైన అభిప్రాయం ప్రభుత్వ పనితీరు బాగున్నప్పటికీ వ్యక్తిగతంగా పలువురు ఎమ్మెల్యేలపై చాలా వ్యతిరేకత ఉందని తేల్చాయి. ఇదే క్రమంలో తాజాగా సీఎం చంద్రబాబు చేయించిన ఓ సర్వే రిపోర్టు తాజాగా ఆయనకు అందినట్లు తెలుస్తోంది. ఇందులో రాష్ట్రంలో తాజాగా కూటమి ఏడాది పాలన నేపథ్యంలో చేయిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తర్వాత జనం ఏమనుకుంటున్నారో ప్రధానంగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై, వ్యక్తిగతంగా ఎమ్మెల్యేలపై ప్రజాభిప్రాయం ఎలా ఉందన్న దానిపై జరిపించిన ఈ సర్వేలో గతంలో వచ్చిన పలు సర్వేల తరహాలోనే 40 నుంచి 47 మంది కూటమి ఎమ్మెల్యేలపై బాగా వ్యతిరేకత ఉన్నట్లు తేలినట్లు సమాచారం. వీరంతా దాదాపు డేంజర్‌లోనే ఉన్నారని చెప్తున్నారు. జూలై 15 నుంచి ఆగస్టు 5 వరకూ ఈ సర్వే చేశారని తెలుస్తోంది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తర్వాత ఈ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఇంకా అలాగే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సర్వేలో ప్రధానంగా ఎమ్మెల్యేల పనితీరు, కార్యకర్తల సంతృప్తి, మెజార్టీలు ఎంత తగ్గాయి, ప్రభుత్వ, ఎమ్మెల్యేల పనితీరుపై జనం అభిప్రాయం ఎలా ఉందన్న అంశాలపై ఫోకస్ పెట్టారు. వీటిలో ప్రభుత్వ పనితీరు బాగుందని దాదాపు 60 శాతం మంది చెప్పినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం కనిపిస్తోందని, అభివృద్ధి, సంక్షేమం విషయంలో 60 శాతం పైగా సానుకూలత ఉందని సర్వే లెక్కలు చెప్పినట్లు సమాచారం. అయితే గ్రౌండ్ లో ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం వ్యతిరేకత వ్యక్తమైందని అంటున్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో దాదాపు 40 మంది ఎమ్మెల్యేల వరకూ పిలిపించి వ్యక్తిగతంగా మాట్లాడారు. వారు సరి చేసుకోవాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ నెలాఖరులోపు మరో 30 నుంచి 40 మంది ఎమ్మెల్యేలతో మాట్లాడబోతున్నట్లు సమాచారం. ఇప్పుడు తాజా రిపోర్టు ఆధారంగా వీరితో మాట్లాడి సరిచేసుకోవాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది. తాజాగా కేబినెట్లోనూ మంత్రుల పనితీరు మెరుగుపడినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. అయితే డేంజర్ జోన్‌లో ఎక్కువగా కొత్తవారే ఉన్నట్టు తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి టీడీపీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు డేంజర్ జోన్‌లో ఉన్నట్టు సమాచారం. ఎమ్మెల్యేల సొంత బంధువులు, అనుచరులు ఇసుక, భూదందాకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఈవిషయం ఎమ్మెల్యేలకు తెలిసే జరుగుతోందన్న గుసగుసలు ఉన్నాయి. ఈ సర్వేలు ఇలానే వస్తాయని, ఎన్నికలకు ఏడాది ముందు చూసుకుందాంలే అని, టిక్కెట్ మనకే వస్తుందన్న ధైర్యంతోనే కొందరు తమ అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పలాస నియోజకవర్గంలో అయితే టీడీపీ, వైసీపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఒకరిపై ఒకరు విమర్శలు, ఫిర్యాదులు తారాస్థాయి వెళ్లాయి. పాతపట్నం నియోజకవర్గంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. దీంతో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య నలిగిపోతున్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో నేతల మధ్య సమన్వయం కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి. ఆమదాలవలస నియోజకవర్గంలో ఎమ్మెల్యే తన పని తాను చేసుకుపోతున్నా.. ఎక్కడో చిన్న అసంతృప్తి ప్రజల్లో కనిపిస్తోంది. ఫైర్‌బ్రాండ్‌కు, మంత్రికి పొసగడం లేదన్న గుసగుసలు ఆ పార్టీలోనే వినిపిస్తోంది. శ్రీకాకుళం నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేకు సొంత పార్టీ నేతల నుంచి సరైన సహకారం అందడం లేదని, ఆయన కూడా అందరినీ సమన్వయం చేసుకోవడంలో విఫలమయ్యాడన్న విమర్శలు ఉన్నాయి.



# సర్వజనాసుపత్రిలో.. చిన్నారుల ప్రాణాలకు.. ముప్పు

* దయనీయంగా రిమ్స్ పిల్లల వార్డు దుస్థితి
* వాన కురిస్తే రాలుతున్న పెచ్చులు
* పనిచేయని ఫ్యాన్లు
* ఉక్కబోతతో ఊపిరాడక విలవిల్లాడుతున్న పిల్లలు
* కనీస మరమ్మతులు చేయించని వైద్యాధికారులు
* మా పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అంటున్న తల్లిదండ్రులు

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 8 (వార్త):** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లోని పలు వార్డుల దుస్థితి దయనీయంగా ఉంది. జిల్లా నలుమూలల నుంచి ఈ ఆసుపత్రికి రోజుకు వందలాది మంది రోగులు వస్తుంటారు. నిత్యం కిటకిటలాడే ఈ ఆసుపత్రిలోని పలు వార్డుల్లో సరైన సదుపాయాలు లేక రోగులతో పాటు వారి బంధువులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల వార్డు దుస్థితి మరింత అధ్వానంగా మారింది. వార్డు భవనం గోడలతో పాటు శ్లాబ్ పెచ్చులూడిపోయాయి. వర్షం పడితే పెచ్చులు రాలిపడుతుండడంతో వైద్యసిబ్బందితో పాటు చికిత్స చేయించుకుంటున్న పిల్లల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క వానా కాలంలో ఎండలు దంచికొడుతుండడంతో వేడికి చికిత్స పొందుతున్న చిన్నారులు తట్టుకోలేకపోతున్నారు. ఉన్న ఫ్యాన్లు సక్రమంగా తిరగక, ఫ్యాన్లు ఉన్నా గాలి తగలక చిన్నారులు ఉక్కపోతకు గురవుతున్నారు. వారి ఏడుపులతో వార్డు దద్దరిల్లిపోతోంది. ఉక్కపోతతో ఊపిరాడకుండా చమటతో తడిసి ముద్దవుతూ విలవిల్లాడిపోతున్నారు. వారి తల్లిదండ్రులు విసనకర్రలతో విసురుతూ కొంతమేర ఉపశమనం కలిగిస్తున్నారు. ఇదే విషయమై అక్కడున్న వైద్యసిబ్బంది, వైద్యుల వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇకనైనా రిమ్స్ ఉన్నతాధికారులు స్పందించి పిల్లల వార్డును సందర్శించి తగు చర్యలు చేపట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 11న సీజీఆర్ఎఫ్ క్యాంపు కోర్టు

**పలాస, ఆగస్టు 8(వార్త):** శ్రీకాకుళం సర్కిల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న కాశీబుగ్గ సెక్షన్ ఆఫీస్ నందు కోర్టు నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్మన్, విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే ఈ కోర్టులో వినియోగదారులు పాల్గోవచ్చన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై వినియోగదారులు తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చన్నారు. విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి కూడా నేరుగా గానీ, లిఖిత పూర్వకంగాగానీ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల నుంచి వచ్చిన కేసుల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సదస్సుల్లో తనతో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.రాజబాబు, ఎస్.సుబ్బారావు, ఎన్.మురళీకృష్ణ పాల్గొంటారు.

# పచ్చని ఉద్యానవనాన్ని ధ్వంసం చేయొద్దు

**-ఏఐకేఎం రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్**



**మందస, ఆగస్టు 8(వార్త):** పచ్చని ఉద్యానవనాన్ని విధ్వంసం చేయవద్దని అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ అన్నారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాలలో 1384ఎకరాలు, 16గ్రామాల్లో కొండలు, గుట్టలతో సహా మూడు పంటలు పండే సుక్షేత్రమైన భూములను కార్గో ఎయిర్పోర్టుకు సేకరించాలని ప్రయత్నాలను అడ్డుకునే గ్రామాల్లో ప్రజల అభిప్రాయాలను తీసుకునేందుకు అఖిల భారత కిసాన్ మహాసభ బృందం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరేడు రైతాంగం సోలార్ విద్యుత్ ఇండోసోల్ కంపెనీకి తమ భూములు ఇవ్వమని పోరాడుతున్నారని తెలిపారు. కర్ణాటకలో 1777ఎకరాలు 1900 రోజులు పైగా పోరాడి సాధించుకున్నారని హరినాథ్ తెలిపారు. రైతులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వానికి అధికారులకు విన్నవించామని తెలియజేశారు. గ్రామంలో సేకరణకు వచ్చిన రెవెన్యూ అధికారులను అడ్డగించటంతో వెళ్ళిపోయారని తెలిపారు. ఫారెస్ట్ భూములతో పాటు ఊరకొండ, రట్టికొండ, మాలకొండ, బోర్లకొండ అనే కొండలు కూడా అప్పగించారని తెలిపారు. జంతి బంద గడ్డ ఛానల్ వద్ద రిజర్వాయర్ నిర్మించాలని, గతంలో శంకుస్థాపన అప్పటి మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు చేశారని తెలిపారు. అది ఈనాటికీ నిర్మాణానికి నోచుకోలేదని, అనేకసార్లు మహాజర్లు సమర్పించామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 60ఎకరాలు ఆ నీటితో వరి పంట పండించుకుంటున్నామని, మిగిలిన భూమంతా కొబ్బరి జీడి, పనస, మామిడి, అరటి పంటల పండించుకుంటున్నామన్నారు.

60అడుగులలో నీరు పడుతుందని, ఇప్పుడు ఆ భూములు ఖాళీ చేయిస్తే రైతుల బతుకులు బజారు పాలవుతాయని ప్రభుత్వం తమ ప్రతిపాదన వెనక్కి తీసుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. రైతుల సమస్యలను విన్న అఖిల భారత కిసాన్ మహాసభ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. సోంపేట రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. పర్యటనలో సీపీఐఎంఎల్ సీనియర్ నాయకుడు మద్దిల మల్లేశ్వరరావు, తామాడ సన్యాసిరావు, మద్దిల రామారావు, దుష్యంత్, టి.అరుణ, నారాయణ, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ మారథాన్ పోటీలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 8(వార్త):** రోటరీ యువజన మసోత్సవాలు లో భాగంగా మారథాన్ పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల జంక్షన్ నుంచి లొద్దపుట్టి తులసమ్మ గుడి వరకు నిర్వహించారు. బాలుర విభాగంలోసాయి, పవన్, రాకేష్, బాలికల విభాగంలో యామిని, హారిక, పుష్ప విజేతలుగా నిలిచారు.

## ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయాలి



**మందస, ఆగస్టు 8(వార్త):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయాలని గిరిజన శక్తి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మందస మండలంలోని కొండలోగాంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజన శక్తి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న కొండలోగాం పంచాయతీలోని పట్టులోగాం-కరియాపల్లి గ్రామంలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో అదివాసులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నరసింహులు, నారాయణ మాష్టారు, రామారావు మాస్టారు, దాశరథి, జగ్గారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## ఎల్.కొత్తూరులో సుపరిపాలనకు తొలిఅడుగు



**మందస, ఆగస్టు 8(వార్త):** లోహరిబంద పంచాయతీ ఎల్.కొత్తూరులో సుపరిపాలనకు తొలి ఏడాది కార్యక్రమం టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి క్లస్టర్ ఇన్‌చార్జి దాసరి తాతారావు ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటా తిరిగి దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలిపారు. పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు అభివృద్ధి ప్రదాత గౌతు శిరీషమ్మ నాయకత్వంలో ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి కుప్పిలి వెంకటరావు, బూత్ ఇన్‌చార్జిలు అందాల మోహనరావు, పత్రి తవిటయ్య, అందాల బాలరాజు, ఊళ్ళ శంకరరావు, ఆడతాల సోమేశ్వరరావు, కోరాడ మోహన్, కొరికాన మాధవరావు, ముడిమించి వెంకటరావు, మహిళలు పాల్గొన్నారు.

## చీపిలోని పెద్దచెరువు వద్ద మోటార్ చోరీ

**మందస, ఆగస్టు 8(వార్త):** ప్రజలకు తాగునీరు అందిస్తున్న విద్యుత్ బోరు మోటారు, ప్యానెల్ బోర్డులను దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. మందస మండలంలోని గిరిజన గ్రామమైన చీపి సమీపంలో గల పెద్దచెరువు వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు సర్పంచ్ సవర లక్ష్మీప్రియ పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు. సంఘటనా స్థలానికి పెద్దలు సవర చిరంజీవి, ఎస్.ఈశ్వరరావు, ఎస్.కామేశ్వరరావు గార వెంకటరావు, నిరంజన్, గార కూర్మారావు సందర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలకు చేయడం సరికాదన్నారు.



# బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

**-కాలిపోయిన టెలిఫోన్ పరికరాలు -పరుగులు తీసిన ప్రజలు**





**మందస, ఆగస్టు 8(వార్త):** మందస పట్టణంలోని భారతీయ సంచార నిగమ్ లిమిటెడ్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పరికరాలు కాలిబూడిదయ్యాయి. అర్ధరాత్రి ప్రమాదం జరగడంతో నిద్రలో ఉన్న ఇరుగు, పొరుగు ఇళ్ల గోడలు వేడెక్కడంతో నిద్ర మేల్కొని భయభ్రాంతులకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక బయటకు పరుగులు తీశారు. ఆధునిక పరికరాలు కాలి బూడిద కావడంతో నెట్ వర్క్ కు అంతరాయం కలిగింది. సంఘటనా స్థలానికి అధికారులు చేరుకుని, పరిస్థితిని అంచనా వేస్తున్నారు. ఎంత మేరకు నష్టం వాటిల్లింది.. ప్రమాదం ఎలా జరిగింది.. ఆరా తీశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందివ్వనున్నట్టు వారు తెలిపారు.

# మల్లేనవారిపేటలో శిలాఫలకం ధ్వంసం

**మందస, ఆగస్టు 8(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణపురం పంచాయతీ మల్లేనవారిపేటలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నారాయణపురం పంచాయతీ మల్లేనవారిపేట తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సంబంధిత శిలాఫలకాన్ని గుర్తుతెలియని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేశారు. శిలాఫలకంలోని సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గౌతు శిరీష ఎమ్మెల్యే చిత్రాలను ధ్వంసం చేశారు. దీనిపై మందస పోలీసులు వివరాలు ఆరా తీస్తున్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక, దుర్బుద్ధితో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ కూటమి, నాయకులు అన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 8(వార్త):** నియోజకవర్గ రైతాంగం సమస్యలు పరిష్కరించాలని రైతు కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జన్నెల సూర్య వరప్రసాద్ అన్నారు. స్థానిక జామి ఎల్లమ్మ గుడి వద్ద సమావేశం నిర్వహించారు. 10 ఓపెన్ హెడ్ ఛానల్ మరమ్మతులు చేయాలని కోరారు. ఎమ్మెల్యే బెందాలం అశోక్ దృష్టి సారించాలని కోరారు. బాహుదా జలాలు వినియోగం లోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పన కుర్మా రెడ్డి, చాట్ల లోహిదాస్ రెడ్డి, దక్కత విశ్వనాథం రెడ్డి,మేఘునాథం, రఘునాథం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## సరుబుజ్జిలిలో పడగ విప్పిన పాత కక్షలు

**-ఇద్దరి మధ్య మాటా..మాటా పెరిగి గొడవ ఒకరికి తీవ్ర గాయాలు**

**సరుబుజ్జిలి, ఆగస్టు 8(వార్త):** బప్పడం గ్రామంలో పాతకక్షలు పడగ విప్పాయి. ఆ గ్రామానికి చెందిన పెడాడ శ్రీధర్ సరుబుజ్జిలిలో ఉంటున్న దుర్గాప్రసాద్‌పై కత్తులతో దాడి చేసారు. నిన్న రాత్రి శ్రీధర్ ఇంటి దగ్గర ఇద్దరూ మద్యం సేవించి ఉండగా, మాటా.. మాటా పెరిగి గొడవకు దిగారు. తన ఇంటి దగ్గర కొట్టి కత్తులతో తనపై దాడి చేసినట్లు బాధితుడు దుర్గాప్రసాద్ తెలిపారు.

## మానవతా విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలి



**పలాస, ఆగస్టు 8(వార్త):** మానవతా విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు అన్నారు. జిల్లా పదాధి కారులతో శుక్రవారం ఆయన రామకృష్ణపురములోని శ్రీ సత్యసాయి విద్యా విహార్‌ను విద్యార్థులుకు సాంకేతిక పరమైన, మెరుగైన విద్యను అందించేందుకు కావాల్సిన, అవసరమైన చర్యలు గూర్చి తగు సూచనలు చేశారు. ఐఐటీ... నీట్ ఫౌండేషన్ కోర్సుల పై ఇంకా శ్రద్ధ చూపుతూ మనవతావిలువలు క్రమశిక్షణతో కూడిన విద్య, క్రీడలు, శతశాతం అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, జిల్లా సేవాదల్ కో ఆర్డినెటర్ నాగేశ్వరరావు, వివిధ జిల్లా పదాధికారులు చంద్రశేఖర్ రావు, యోగి తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో ఆసరాగా శక్తి యాప్



**జలుమూరు, ఆగస్టు 8 (వార్త):** కరవంజ మోడల్ పాఠశాలలో శుక్రవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టెక్కలి డివిజన్ టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో టీం సభ్యులు శక్తి యాప్ ఉపయోగాలు వివరించారు. మహిళా భద్రతకు శక్తి యాప్ ఆధునిక టెక్నాలజీతో పని చేస్తుందని, ఆపద సమయంలో ఆసరాగా ఉంటుందన్నారు. శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**జలుమూరు, ఆగస్టు 8 (వార్త):** రావిపాడు గ్రామానికి చెందిన కింజరాపు సింహాచలంకు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి రూ. 26218 చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఈ నిధులు మంజూరు అయ్యాయని శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



# 12న ఉద్దానంలో సీపీఐ నేత నారాయణ పర్యటన



**మందస, ఆగస్టు 8(వార్త):** సీపీఐ జాతీయ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు నారాయణ పర్యటన జయప్రదం చేయాలని కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కోరారు. మందస మండలంలోని రాంపురం పంచాయతీ మీలగంగువాడలో వారు మాట్లాడుతూ కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ గత తొమ్మిది నెలలుగా చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలపడానికి సీపీఐ జాతీయ నేత పొలిట్ బ్యూరో సభ్యుడు నారాయణ ఈ నెల 12న పలాస నియోజకవర్గంలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాలు పర్యటనకు వస్తున్నారన్నారు. రాంపురం గ్రామంలో ఆయన పర్యటన ప్రారంభమవుతుందని, బాధిత ప్రజల పక్షాన పోరాడే నాయకులు వస్తున్న సందర్భంగా కార్గో ఎయిర్పోర్ట్ బాధిత గ్రామాల నుండి రైతులు, మత్స్యకారులు, ప్రజా సంఘాలు నాయకులు, పౌరహక్కుల నాయకులు, పర్యావరణ ప్రేమికులు, ఉద్యమ శ్రేయోభిలాషులందరూ కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. గత 9నెలలుగా ప్రభావిత గ్రామాల రైతులు నిరంతరం పోరాడుతున్న ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి రైతులకు అండగా నిలబడడానికి వస్తున్న నారాయణ పర్యటన జయప్రదం చేయాలని, కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాటం అధ్యక్షుడు కొమర వాసు, రాంపురం సర్పంచ్ పొట్టి ధర్మారావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మాజీ మెంబర్ బత్తిని లక్ష్మణ్, బాధిత రైతులు దున్న హరిక్రిష్ణ, మర్ల సంతోష్, పొట్టి ఎర్రయ్య, నల్ల పరుశురాం, రత్నాల చలపతి, దాసరి మోహనరావు, పొట్టి యోగేశ్వరరావు, దున్న సురేష్, చిత్త గున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలే గానీ.. అడ్డుకోరు..!



**నరసన్నపేట, ఆగస్టు 8(వార్త):** నరసన్నపేట రాజుల చెరువు గట్టు ఆక్రమణల పుట్టగా మారిపోయింది. రాజుల చెరువును పరిరక్షిస్తాం, ఆక్రమణ తొలగిస్తామన్న మాటలు నీటిలో మూటలుగా మారిపోతున్నాయి.. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించినప్పటికీ నరసన్నపేట మండల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించడం లేదు. పత్రికలు సోషల్ మీడియాలో వచ్చిన కథనాల మేరకు ఒకసారి ఆ ప్రాంతాన్ని పరిశీలించి, నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చ రించి వదిలేస్తున్నారు. మరుసటి దినము నుండి అక్కడ పక్కా భవనాలు నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలకు రాజకీయ ప్రమేయాలు తోడవడంతో రాజుల చెరువు గర్భంలోకి నిర్మాణాలు చొచ్చుకొని పోతున్నాయి. సీసాల విశాలముతో ఉన్న రాజుల చెరువు నేడు బక్క చిక్కిపోయింది. ఒకనాటి ప్రజల దాహార్తిని తీర్చిన చెరువు నేడు మూరికికూపంగా మారిపోయింది. చెరువు చుట్టూరా వందలాది ఆక్రమణలు నాటి నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఆక్రమణలు అని తెలిసినా అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. ఇలాగే కొనసాగితే రాజుల చెరువు కాలగర్భంలో కలిసిపోతుంది.

# శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఊరుకోం : కలమట

**కొత్తూరు, ఆగస్టు 8 (వార్త :** రాష్ట్రంలో ప్రజలకు భయభ్రాంతులు కలిగించే భూమన దౌర్జన్యాలు సహించేది లేదని తెదేపా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ శుక్రవారం మాతల లోని టీడీపీ కార్యాలయంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి కార్యాలయంలో, వైకాపా నాయకులు ఒక దళిత యువకుడిని బంధించి దారుణంగా చిత్రహింసలకు గురి చేసిన ఘటనను ఆయన ఖండించారు. బాధితుడిని హింసించడమే కాకుండా, ఆ ఘటన వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం ద్వారా మరింత భయపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. "తిరుపతి పుణ్యక్షేత్ర పవిత్రతను అపవిత్రం చేసేలా ఇటువంటి కిరాతక చర్యలు జరుగుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు చేసిన దౌర్జన్యాలు, ఇప్పుడు అధికారం కోల్పోయినా కొనసాగిస్తున్నారు. దళితులపై వైకాపా పాలనలో ఎన్నో హింసాకాండలు జరిగాయి. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌పై దాడి చేసి, అతన్ని ప్రాణాపాయం లోకి నెట్టారు. వైకాపా ఎమ్మెల్సీ ఒక దళిత డ్రైవర్‌ని హత్య చేసిన సంఘటనను ప్రజలు మరచిపోలేదు" అని కలమట అన్నారు. "ఇకపై రౌడీయిజాన్ని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, చోడవరపు జోగినాయుడు, ఎద్దు శ్రీనివాస్, మడపాన రాజారావు, త్రినాథరావు, పెద్దిన అమర్ నాథ్ పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బాస్కెట్‌బాల్ పోటీలకు జ్ఞానభారతి విద్యార్థులు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 8(వార్త):** సీబీఎస్ఈ అండర్-17 బాస్కెట్‌బాల్ పోటీలకు చాంపియన్షిప్ పోటీలకు జ్ఞానభారతి విద్యార్థులు శుక్రవారం తరలి వెళ్లారు. పెద్దాపురం ప్రకాష్ సినర్జీ స్కూల్ లో ఈ నెల 9, 10, 11 తేదీల్లో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ జట్టులో ఆహిల్ అక్బర్ ఖాన్, ఏ రాహుల్, ఎం నగేష్, పి జగదీష్, ఏ ఆకాశరావు, ఎన్ లక్ష్మీకాంత్, ఆదిత్య నాయక్ ఉన్నారు. విద్యార్థులను పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వహణ అధికారి జోహార్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ పండా, రామచంద్రారెడ్డి అభినందనలు తెలియజేశారు.

# ప్రిన్సిపాల్ 'శరత్‌బాబు' సేవలు ఎనలేనివి





**మందస, ఆగస్టు 8(వార్త):** ప్రిన్సిపాల్‌గా చింతాడ శరత్‌బాబు అందించిన సేవలు ఎనలేనివని మందస మందస విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు, మందస ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ తేజేశ్వరరావు, మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, నందిగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మార్పు కృష్ణమోహన్, జూనియర్ కళాశాల సంఘం రాష్ట్ర సలహాదారుడు బాడ వెంకటమోహన్ అన్నారు. మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకునిగా, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ గా పనిచేసి, ప్రమోషన్ తో పాటు బదిలీపై వెళ్ళిన చింతాడ శరత్‌బాబుకు మందస జూనియర్ కళాశాలలో ఘన సన్మానం జరిగింది. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ... జంతు శాస్త్ర అధ్యాపకునిగా గత 15సంవత్సరాలుగా శత శాతం ఫలితాలు సాధిస్తూ అధ్యాపకులకు ఆదర్శంగా నిలిచారని, కళాశాలలో సమయపాలన పాటిస్తూ సంవత్సరంలో మూడు, నాలుగు సెలవులు కన్నా ఎక్కువ సెలవులు పెట్టేవారు కాదన్నారు. ఏజీఎంఓగా ఈ సంవత్సరం కళాశాలకు 94% రిజల్ట్ రావడంలో కీలక పాత్ర వహించారని, పదోన్నతిపై ప్రిన్సిపల్ గా వెళ్లడం ఆనందదాయకమన్నారు. కానీ మందస కళాశాల విడిచి వెళ్లడం అత్యంత బాధాకరమని అతని సేవలను కొనియాడారు. ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ జిల్లా సలహాదారునిగా అనేక ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఈ జిల్లాలో ముఖ్యంగా ఉద్దాన ప్రాంతంలో నెలకొలిపారని శ్లాఘించారు. అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకుని వచ్చారన్నారు. నాడు-నేడు నిధులతో మందస జూనియర్ కళాశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని, ప్రతీ సంవత్సరం అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.5వేల నగదు బహుమతిని ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహించే వారిని ఒక మంచి అధికారి ఈ కళాశాలను విడిచి వెళ్లడం చాలా బాధాకరమన్నారు. సీనియర్ తెలుగు అధ్యాపకుడు గురుగుబెల్లి రమణమూర్తి మాట్లాడుతూ అందరితో స్నేహంగా ఉంటూ మూడు సంవత్సరాలు పూర్తి అదనపు బాధ్యతతో ప్రిన్సిపల్ గా కళాశాలను ప్రగతి పథంలో నడిపించారన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ చాలామంది పేద విద్యార్థులకు అడ్మిషన్ ఫీజుతో పాటు పరీక్ష ఫీజులు కూడా తన సొంత డబ్బులు కట్టే వారిని కొనియాడారు. చింతాడ శరత్ బాబు మాట్లాడుతూ అందరి అభిమానం నాకు మరింత బాధ్యతలు పెంచాయని, కళాశాలకు నా అవసరం ఏమి ఉన్నా వెంటనే తెలియజేయాలన్నారు. తన సొంత మండలానికి చెందిన కాలేజ్ కావడం నా అదృష్టమని కళాశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చింతాడ శరత్‌బాబును విద్యార్థులు, అధ్యాపకులు, వక్తలు కలసి ఘనంగా సన్మానం జరిపారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకుడు రమణమూర్తి, మేథ్స్ అధ్యాపకుడు బొడ్డు ప్రవీణ్, కామర్స్ అధ్యాపకుడు సోమేశ్వరరావు, ఒకేషనల్ అధ్యాపకుడు సాప నరేష్, అర్థ శాస్త్ర అధ్యాపకుడు నాగభూషణం, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.







## ఎరువులు దుకాణాల తనిఖీ

**జలుమూరు, ఆగస్టు 8 (వార్త):** జలుమూరు మండలం చల్లవానిపేట లో వున్నా గ్రోమోర్ సెంటర్ ని తహసీల్దార్ జె.రామారావు,ఆర్.ఐ. కిరణ్ విజిట్ చెసి, స్టాక్ వెరిఫికేషన్ చేసియున్నారు, . శ్రీ లక్ష్మి నరసింహ ట్రేడర్స్ లో యూరియా మరియు గ్రోమోర్ 153 బగ్స్,%ణూ్రా% అందుబాటులో ఉంది అని తేలిపారు,అలగే రైతులు కి ఎటువంటీ ఇబంధులు కలగకుండా క్రుత్రిమ కోర్తా సృష్టిచవదు అని హెచ్చరించారు.



# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



**పలాస, ఆగస్టు 8(వార్త):** శ్రావణ మూడో శుక్రవారం పురస్కరించుకుని పలు ప్రాంతాల్లోని అన్ని పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. ఇంటి వద్దే మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని, కుంకుమపూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. తెల్లవారుజామునుంచే మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలు చేశారు. తెలుగింటి మహిళలందరికీ అష్టైశ్వర్యాలు, నిత్య సంతోషాలను, ఆరోగ్యాన్ని అనుగ్రహించాలని కోరుకుంటూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, శివాజీ నగర్ షిరిడి సాయి బాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ దువ్వాడ శ్రీధర్ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు.

**జలుమూరు, ఆగస్టు 8 (వార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం గ్రామంలో కొలువైయున్న శ్రీ వారాహి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజలు జరిగాయి. తెల్లవారుజాము నుండి అనేక ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు ఈ పూజలో పాల్గొన్నారు. శ్రావణ మాస విశిష్టత కుంకుమ పూజల వలన కలుగు ఉపయోగాలు అర్చకులు భక్తులకు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీముఖలింగంతో పాటు అచ్యుతాపురం, నగరకటకం, కరకవలస పలు గ్రామాల నుండి మహిళలు పాల్గొన్నారు.

**మందస, ఆగస్టు 8(వార్త):** వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తి, శ్రద్ధలతో చేశారు. ప్రతీ హిందువుల ఇంటిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మందసలోని



శ్రీఅన్నపూర్ణమ్మతల్లి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను పురోహితుడు కొమ్మాజోశ్యుల సీతారామశర్మ, ప్రధాన అర్చకుడు గోవింద్ కలియాల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. అనంతరం నారాయణ సేవ జరిగింది. శ్రీవాసుదేవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారి వరలక్ష్మీ వ్రతం, అలంకారం, హాయగ్రీవ జయంతి భక్తిశ్రద్ధలతో జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ అర్చకులు ప్రత్యేక





పూజలు నిర్వహించారు. భగవాన్ శ్రీసత్యసాయిబాబామందిరం(బృందావనం)లో కూడా వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. ముత్తైదువలు ఫలదానాలు ఇచ్చుకున్నారు. ఉపవాసంతో వరలక్ష్మిని పూజించి, తమ కుటుంబాలు బాగుండాలని ప్రార్థనలు జరిపారు.

**ఇచ్ఛాపురం, ఆగస్టు 8(వార్త):** స్థానిక పెద్దజగన్నాథ స్వామి దేవస్థానంలో కొలువు తీరివున్న మహాలక్ష్మి దేవికి శ్రావణశుక్రవార వరలక్ష్మి వ్రత పర్వదినం సందర్భంగా ఉదయం పాలు, పంచామృతాలు, ఫల రసాలతో విశేష అభిషేకం, అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తామర (పద్మం), చామంతి, సంపెంగ తదితర 1008 పరిమళ పుష్పాలతో సహస్రనామ అర్చన, హారతి, మంత్రపుష్పం జరిపారు. మహిళలు విష్ణు, లలిత సహస్రనామ పారాయణను సామూహికంగా చేశారు.అలాగే గ్రామ దేవత స్వేచ్ఛ వతి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు పారాయణం జరిగింది.

**నందిగాం, ఆగస్టు 8(వార్త):** నందిగాం మండలంలో పలు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం వేడుకగా జరుపుకున్నారు. మహిళలు ప్రాత:కాల సమయంలో స్థాన సంధ్యాదులు చేసి తమ తమ ఇండ్లలో తమ శక్తి కొలది వ్రతాన్ని ఆచరించారు. ఒకరికొకరు వాయినాలు అందిపుచ్చుకున్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546